అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
సోమవారం 17, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :09 | పేజీలు :05

ఆపొద్దు

- కొత్త రేషన్‌కార్డుల జారీపై సీఎం కీలక ఆదేశాలు
- ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో వెంటనే కార్డులివ్వాలని వెల్లడి
- పౌర సరఫరాల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష
- కార్డులకు సంబంధించి పలు డిజైన్ల పరిశీలన

04

అక్రమార్కులపై ఉక్కుపాదం

- నిబంధనలు ఉల్లంఘించి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు
- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే
- జిల్లాలో ఇసుక ర్యాంపుల పరిశీలన

03

కేసీఆర్ తెలంగాణ హీరో

- ఆయన మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదినం
- ఉమ్మ డి జిల్లాలో ఘనంగా వేడుకలు..
- గులాబీ శ్రేణుల సేవా కార్యక్రమాలు

04

చెరువుల చెర

- చెరువులు, కుంటల వద్ద ఎఫ్ టీల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు
- ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో రియల్టర్ల అక్రమ వెంచర్లు
- చెరువులు, కుంటల ఫీడర్, ఇరిగేషన్ చానల్స్, నాలాలు, కట్టలు ధ్వంసం
- కబ్జా స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, ప్లాట్ల అమ్మకాలు
- అడ్డుకోవాల్సిన అధికారుల ప్రేక్షక పాత్ర. వెరసి విలువైన స్థలాల కబ్జా
- చెరువులు, కుంటల స్థలాల కబ్జాపై నేటినుంచి 'అక్షరదర్బార్' లో వరుస కథనాలు

భూముల ధరలకు రెక్కలతో చెరువులు, కుంటల స్థలాలపై కబ్జాదారుల కన్ను

భూముల ధరలు రోజురోజుకీ పెరిగిపోతుండటంతో కబ్జాదారులు పెట్రేగిపోతున్నారు. కాదేది కబ్జాకు అనర్హం అనే రీతిలో భూ ఆక్రమణలకు ఒడిగడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ భూములపై కన్నేస్తున్నారు. ప్రభుత్వ, రెవెన్యూ, సీలింగ్ భూముల్లో పాగా వేస్తుండటంతో పాటు చెరువులు, కుంటల చెర పడుతున్నారు. ప్రధానంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలోని అనేక ప్రాంతాల్లో విలువైన చెరువులు, కుంటల భూములను కబ్జా చేస్తున్నారు. తామేమి తక్కువ కాదనే రీతిలో అక్రమ వెంచర్లు నిర్మిస్తున్న రియల్టర్లు సైతం చెరువులు, కుంటల భూములను ఆక్రమించటంలో పోటీ పడుతున్నారు. ఇరిగేషన్, ఫీడర్ చానెల్స్, నాలాలను ధ్వంసం చేస్తున్నారు. వీటితో పాటు చెరువులు, కుంటల కట్టల భూములను కూడా ఆక్రమించి వెంచర్లు నిర్మిస్తున్నారు. అక్రమంగా వెలిసిన వెంచర్లలోని ప్లాట్లను మార్కెట్ ధరపై కొనుగోలుదారులకు విక్రయిస్తున్నారు. ఫుల్ ట్యాంక్ లెవెల్, బఫర్ జోన్ పరిధిలో ఇలా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కబ్జాదారులతో అవగాహన కుదుర్చుకుని చెరువులు, కుంటల స్థలాల కబ్జాపై ప్రేక్షక పాత్ర వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో చెరువులు. కుంటల వద్ద ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో వెలిసిన అక్రమ వెంచర్లు, కట్టడాలపై 'అక్షరదర్బార్' పత్రికలో నేటి నుంచి వరుస కథనాలు. – అక్షరదర్బార్, హనుమకొండ

ఆదాయంలో నంబర్ వన్ బీజేపీ..

- 2023-24లో రూ.4,340.47 కోట్లు
- కాంగ్రెస్ ఆదాయం రూ.1,225.12 కోట్లు
- జాతీయ పార్టీలు పొందిన విరాళాలపై ఏడీఆర్ నివేదిక

06

కారడవిలో కలెక్టర్..

- పలిమల మండలంలో రాహుల్ శర్మ పర్యటన
- పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన
- మధ్యాహ్న భోజనం తీరుపై ఆరా..

06

ఆరోపణలు అవాస్తవం

- భూ వివాదానికి తనకు ఎలాంటి సంబంధం లేదు
- కలెక్టర్ లేదా డిప్యూటీ కలెక్టర్ పరిధిలో పీపీబీ సవరణ
- నిజానిజాలు నిర్ధారణ చేసుకున్నాకే కథనాలు రాయాలి
- వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్

06

సోమవారం
17.02.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

విధ్వంసమే బీజేపీ విధానం

- కుల గణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు కుయుక్తులు
- అందుకే రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తున్నారు
- బండి సంజయ్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం

అక్షరదర్బార్, హైదరాబాద్ : లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని చెప్పారు.

ప్రజలే తేల్చుకోవాలి

బీజేపీ విద్వేష విధ్వంసాలు కావాలో.. కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ మతంపై చర్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా దేశం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పదవుల కోసం పాకులాడే మనిషి కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ లక్ష్యం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నారని వెల్లడించారు. అదాని ఆస్తుల పెంపకం కోసం రాహుల్ పనిచేయటం లేదని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ విద్వేష రాజకీయాలతో సమాజం వెనుకబాటుకు లోనవుతోందన్నారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన సంస్కరణలే ఈరోజు దేశాన్ని నిలబెడుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మీద ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ నిర్దేశ ప్రసంగాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలంటే బీజేపీకి పట్టదని.. ప్రజలంతా బీజేపీ నైజాన్ని గ్రహించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

ఇసుక రీచ్ లను పరిశీలిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

లారీ డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్పీ

అక్రమార్కులపై ఉక్కుపాదం

- నిబంధనలు ఉల్లంఘించి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు
- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే
- జిల్లాలో ఇసుక ర్యాంపుల పరిశీలన

అక్షరదర్బార్, కాటారం : ఉమ్మడి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సీఎం ఆదేశాలతో ఎక్కడికి అక్కడ తనిఖీలు చేపడుతూ అక్రమార్కుల్లో వణుకు పుట్టిస్తున్నారు. ఇటీవల మహబూబాబాద్ ఎస్పీ రాంనాథ్ కేకన్ జిల్లాలోని నర్సింహులపేట, చిన్‌గూడ◌ారు మండలాల్లో ప్రవహిస్తున్న ఆకేరు వాగును పరిశీలించగా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి శివారులోని ఇసుక ర్యాంప్‌లను తనిఖీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా ఇవాళ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే రంగంలోకి దిగారు. జిల్లాలోని పలు ఇసుక ర్యాంపులను పోలీసులతో కలిసి తనిఖీ చేశారు. పోలీసులకు కీలక ఆదేశాలు జారీచేశారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన వారికే ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందని, అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదుచేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే సున్నితంగా వ్యవహరించవద్దని, అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని ఎస్సైలు, సీఐలను ఆదేశించారు.

మోడీ కులం, రాహుల్ మతం ఏదైతే మాకేంది?

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

అక్షర దర్బార్, హైదరాబాద్: 'ప్రధాని నరేంద్ర మోడీ, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీవి ఏ కులం, ఏ మతం అయితే మాకేంటి..? బీసీలకు న్యాయం జరగడమే మాకు ముఖ్యం' అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామస్తులు చేపట్టిన యా గంలో పాల్గొన్నారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. బీసీ కులగణన, రిజర్వేషన్ల పెంపు అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయని.. ఆ రెండు జాతీయ పార్టీలు కలిసి రాజకీయ నాటకానికి తెరతీశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కల చర్చను పక్కదోవ పట్టించడానికి మోడీ బీసీనా కాదా అన్న చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని, దాంతో రాహుల్ గాంధీది ఏ మతమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అంటున్నారని విమర్శించారు.

అల్లుడిపై పెట్రోలు పోసి నిప్పు..

- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన గౌతమ్
- టేకులపల్లి మండలం రామచంద్రునిపేటలో ఘటన
- అత్తమామలపై కేసు నమోదు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దారుణం

అక్షరదర్బార్, కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దారుణం జరిగింది. తమ కుమార్తెతో గొడవలు పెట్టుకుంటున్నాడనే కోపంతో ఆమె పుట్టింటి వారు అల్లుడిపై పెట్రోలు పోసి నిప్పంటించారు. రెండు వారాల కిందట జరిగిన ఈ ఘటనలో గాయపడిన బాధితుడు ఆదివారం మృతి చెందాడు. దీనిపై ఈ నెల 11న కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పాల్వంచ మండలం దంతెలబోర ఎస్సీ కాలనీకి చెందిన బల్లెం గౌతమ్ (24) బీటెక్ చదివాడు. టేకులపల్లి మండలం రామచంద్రునిపేటకు చెందిన ఎజ్జు కావ్యను మూడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి రెండేళ్లు, మూడు నెలల వయసున్న ఇద్దరు ఆడ పిల్లలు సంతానం. వివాహానంతరం గౌతమ్ ఎలక్ట్రీషియన్ పని చేస్తూ భార్యాబిడ్డలను పోషించుకుంటున్నారు. వీరు కొన్నాళ్లుగా ఇదే జిల్లాలోని సుజాతనగర్‌లో నివసిస్తున్నారు. ఐదు నెలలుగా భర్తతో గొడవలు జరుగుతుండటంతో కావ్య పుట్టింటికి వెళ్లింది. ఈనెల 2న అర్ధరాత్రి 12 గంటల సమయంలో గౌతమ్ అత్తింటికి వెళ్లి, మాట్లాడాలంటూ భార్యను పిలిచారు. ఇంట్లోంచి బయటకు వచ్చిన అత్త అనురాధ, మామ ఎజ్జు వెంకటేశ్వర్లు, వారి కుమారులు సతీశ్, కార్తిక్‌లు గౌతమ్‌ను దుర్భాషలాడారు. ఆగ్రహంతో ఆయనపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటల్లో చిక్కుకున్న గౌతమ్ పక్కనున్న నీటి తొట్టెలోకి దూకారు. అప్పటికే ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలిసిన కుటుంబ సభ్యులు బాధితుడిని తొలుత ఖమ్మం ఆసుపత్రికి, తర్వాత వరంగల్ ఎంజీఎంకు తరలించారు. రెండు వారాలుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గౌతమ్ ఆదివారం మృతి చెందాడు.

రూ.17 లక్షలు గోల్ మాల్!

- సొంతానికి వాడుకున్న వీవోఏ !
- మహిళా పొదుపు సంఘంలో ఇష్టారాజ్యం
- ధర్మసాగర్ మండలంలోని సిరి గ్రామైక్య సంఘంలో ఘటన
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మహిళలు

అక్షరదర్బార్, హన్మకొండ: హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని సిరి గ్రామైక్య సంఘంలో గోల్‌మాల్ జరిగింది. కంచే చేను మేసిన చందంగా బ్యాంకులో కట్టాల్సిన డబ్బులను వీవోఏ సొంతానికి వాడుకున్నారు. ప్రతినెల కొంత చొప్పున ఏకంగా రూ.17 లక్షలను ఖర్చుచేశారు. వివరాల్లోకి వెళ్తే.. ధర్మసాగర్ మండలంలో సిరి గ్రామైఖ్య సంఘం సభ్యులు శ్రీనిధి సంస్థ నుంచి రుణాలు పొందాయి. అయితే రుణాలకు నెలవారి చెల్లింపులను సిరి గ్రామైఖ్య సంఘంలో వీఓఏగా పని చేస్తున్న పద్మకు చెల్లిస్తున్నారు. సభ్యులు చెల్లించిన డబ్బులను బ్యాంకులో కట్టకుండా సొంత అవసరాలకు వాడుకుంటుందని మహిళ సంఘం సభ్యులు ఆరోపించారు. సుమారు రూ.17 లక్షల వరకు వాడుకుందని సభ్యులు తెలిపారు. గతంలో డబ్బుల విషయమై ప్రశ్నించగా.. సొంతానికి వాడుకున్నానని, తిరిగి చెల్లిస్తానని చెప్పినట్లు బాధిత మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. డబ్బు తిరిగి ఇవ్వాలని కోరుతున్నప్పటికీ ఆమె నుంచి స్పందన రాకపోవడంతో బాధితులంతా సోమవారం కలెక్టరేట్‌కు వచ్చారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ గ్రీవెన్స్‌లో కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. వీఓఏపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కేక్ కట్ చేస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

బాధితులకు అండగా భరోసా సెంటర్

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బాధిత మహిళలు, బాలికలకు భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఎస్పీ పాల్గొని మాట్లాడారు. భరోసా కేంద్రం, హింస, లైంగిక బాధిత మహిళలకు, బాలికలకు వైద్యం, కౌన్సెలింగ్, లీగల్ ఇతర రకాల సేవలు అందిస్తుందని, బాధితులకు అండగా ఉంటూ మనోధైర్యం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, ఎస్సై స్వప్న కుమారి, భరోసా కో – ఆర్డినేటర్ వి. మానస, లీగల్ అడ్వైజర్ కే. అఖిల, సపోర్ట్ పర్సన్స్ రమ్య, తులసి, సుజాత, ఏఎన్ఎం హారిక, శిరీష పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ

అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

అక్షర దర్బార్, డోర్నకల్: అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హెచ్చరించారు. సోమవారం ఆయన మరిపెడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగులో ఉన్న కేసులను సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్, డీసీఆర్బీ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.ఐ సతీష్, ఎస్.ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ కార్డుల జారీ ఆపొద్దు

- ఫుడ్ సెక్యూరిటీ కార్డుల జారీపై సీఎం కీలక ఆదేశాలు
- ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో వెంటనే కార్డులివ్వాలని వెల్లడి
- పౌర సరఫరాల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- కార్డుల కోసం పలు డిజైన్ల పరిశీలన

అక్షరదర్బార్, హైదరాబాద్: కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఆలస్యం చేయకుండా కార్డులను వెంటనే జారీ చేయాలని నిర్ణయించింది. కొత్త రేషన్‌కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో నేడు సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

ఆ జిల్లాల్లో..

గత జనవరి 26న ప్రతిష్టాత్మకమై నాలుగు పథకాలను ప్రారంభించింది సర్కార్. అందులో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిర ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు శ్రీకారం చుట్టింది. అందుకోసం గ్రామాల వారీగా ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకున్నారు. జాబితాలను సిద్ధం చేయగా.. ఈలోపే జనవరి 29న ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ వచ్చింది. దీంతో రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాలకు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ క్రమంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు బ్రేక్ పడినట్లైంది. అయితే కోడ్ లేని మూడు జిల్లాలో రేషన్ కార్డులను జారీ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

ఫొటోగ్రాఫర్ శ్రీకాంత్ కు నివాళి..

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన ఫొటోగ్రాపర్ ఎస్.శ్రీకాంత్ గుండెపోటుతో మృతి చెందారు. కాగా, ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో గ్రాఫర్ జిల్లా సంఘం తరుపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుల శ్రీధర్, కార్యదర్శి కొడపాక భాస్కర్, ఆర్గనైజర్ పరకాల అవుట్డోర్ అధ్యక్షులు కనుకుంట్ల కృష్ణ, కార్యదర్శి రాజు, బొమ్మ శీను, కొండ సతీష్, అఖిల్, రాంబాబు, బాపిరెడ్డి, రాజు, దొమ్మటి శీను, శివ, కార్తీక్, వంశీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న జిల్లా ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు

అంబేద్కర్ విగ్రహ కమిటీ ఎన్నిక...

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శనిగరం వెంకటేష్, ఉపాధ్యక్షులుగా గంగారం శంకర్, ప్రధాన కార్యదర్శిగా బొల్లారం నాగరాజ్, కోశాధికారిగా శనిగరం జోసఫ్ ను కార్యవర్గ సభ్యులుగా శనిగరం శ్రీనివాస్, బొల్లారం అనిల్, నందిపాటి రవి,గంగారం అనిల్ ఎన్నికయ్యారు

రమేష్ కుటుంబానికి అండగా స్నేహితులు

ఆర్థిక సాయం, బియ్యం అందించిన టెన్త్ క్లాస్ మిత్రులు

అక్షర దర్బార్,శాయంపేట : మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన మాదారపు రమేష్ అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, ఆయన కుటుంబానికి పదో తరగతి మిత్రులు సోమవారం బియ్యం, రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. స్నేహితుడి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన ఎస్.కె గౌస్, గోల్కొండ బుచ్చన్న, ఆకుతోట పూర్ణచందర్, మోకిడే మహేందర్, బయగాని సురేందర్, బయగాని రాజు, చింతనిప్పుల రమేష్, నూటంకి సతీష్, పోతు సుమలత రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

100 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

అక్షర దర్బార్, చెన్నారావుపేట : అక్రమంగా నిలువ చేసిన 100 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సోమవారం వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన ననుమాస పవన్ కుమార్ తన ఇంట్లో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిలువ చేసినట్టు వచ్చి సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, చెన్నారావుపేట పోలీసులతో కలిసి దాడి చేసి అక్రమంగా నిల్వచేసిన రూ.2.50లక్షల విలువగల సుమారు వంద క్వింటాళ్ల బియ్యం పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సీజ్ చేసిన బియ్యాన్ని స్థానిక పోలీసులకు బియ్యాన్ని అప్పగించి, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో ఏసీపీ మధుసూదన్, సీఐ బాబూలాల్, టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

దుగ్గొండి అక్షర దర్బార్ : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన ల్యాదల్ల సుమలత మృతి చెందగా ఆమె కుటుంబాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ అజ్మీర దంజ్యా నాయక్ గారు,నర్సంపేట బ్లాక్ యూత్ ప్రెసిడెంట్ బొమ్మినేని భరత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, క్లస్టర్ ఇంచార్జ్ ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి .. గ్రామ పార్టీ అధ్యక్షులు అల్లాటి ప్రభు నాయకులు రాగం కట్టయ్య,ఆరె కరుణాకర్ రెడ్డి,బొగ్గుల దేవేందర్, బోనగిరి రాజు,ఇటికాల రాజేశ్వరరావు, యాదగిరి, మంద అజయ్, భూక్య గోపి, రాజబాబు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

తెలంగాణ భవన్ లో కేక్ కట్ చేస్తున్న కేటీఆర్, మధుసూదనచారి, హరీష్ రావు, తలసాని, సత్యవతి

కేసీఆర్ తెలంగాణ హీరో

- ఆయన మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్
- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదినం
- ఉమ్మడి జిల్లాలో ఘనంగా వేడుకలు..
- గులాబీ శ్రేణుల సేవా కార్యక్రమాలు

అక్షరదర్బార్, హైదరాబాద్: కేసీఆర్ తెలంగాణ జాతికి హీరో అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ కారణజన్ముడు కేసీఆర్ అని, ఆయన మళ్లీ సీఎం కావాలని ప్రజలంతా ఆకాంక్షిస్తు న్నారని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన వేడుకలకు కేటీఆర్ హాజరై పార్టీ నేతలతో కలిసి కేక్ కట్‌చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసేందుకు గట్టిగా పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. తన తండ్రి పోరాటంతోనే తెలంగాణ స్వరాష్ట్రం సాధ్యమైందని గుర్తుచేశారు.

కేసీఆర్ కు రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభి వృద్ధికి కేసీఆర్ పాటుపడాలని రేవంత్ ఆకాంక్షించి నట్లు.. ముఖ్యమంత్రి కార్యాలయం అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది. కేసీఆర్ ఆరోగ్యంగా చిరకాలం జీవించాలంటూ పొన్నం ట్వీట్ చేశారు.

వినయ్ భాస్కర్ పూజలు

కేసీఆర్ జన్మదినం సందర్భంగా మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం పలు కార్యక్ర మాలు నిర్వహించనున్నారు. 61వ డివిజన్ సిద్దార్థ నగర్‌లోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కేసీఆర్ పేరిట ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఫాతిమా చౌరస్తాలోని మదర్ థెరిస్సా విగ్రహం మొక్కలు నాటారు. ఫాతిమా నగర్ లోని హౌస్ ఆఫ్ జాయ్‌లో మానసిక దివ్యాంగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కాజీపేట చౌరస్తాలో కేక్ కట్ చేసి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వేయి స్తంభాల దేవాలయంలో రుద్రేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోర్టు ఆవరణలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో గర్భిణులకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. 60వ డివిజన్‌లో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాల యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

హన్మకొండలో పండ్లు పంపిణీ చేస్తున్న దాస్యం

పరకాలలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆసుపత్రిలో పండ్లు పంపిణీ..

అక్షర దర్బార్, పరకాల : మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పరకాల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

కేసముద్రంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కేకు కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

అక్షర దర్బార్, కేసముద్రం : తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను కేసముద్రం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హాజరై పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని, మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయని అన్నారు. ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసంచేసిందని విమర్శించారు. కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ చంద్రమోహన్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్,నజీర్ అహ్మద్, కమటం శ్రీను,సట్ల వెంకన్న,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఎన్నమల ప్రభాకర్,వీరు నాయక్,ఘనపారపు రమేష్,అన్నెపాక వెంకన్న,బిర్రు వెంకన్న,భీమా, తారా సింగ్, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన రెడ్యానాయక్, కవిత

అక్షర దర్బార్ మహబూబాబాద్ : మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సోమవారం ఎర్రవల్లిలో కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఇసుక ఓవర్ లోడ్‌పై

సీఎం సీరియస్

- అక్రమార్కులను వదిలిపెట్టొద్దు
- ఇసుక అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు చేయాలి
- 25 రీచ్ లో సిబ్బందిని నియమించాలి
- హైదరాబాద్ కు వచ్చే అన్ని మార్గాల్లోనూ నిఘా పెంచాలి
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు కీలక ఆదేశాలు
- ఉమ్మడి జిల్లాలోనూ కొనసాగుతున్న తనిఖీలు

అక్షరదర్బార్, హైదరాబాద్: ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడ్‌పై ముఖ్యమంత్రి మరోమారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధి తశాఖ అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఓవర్‌లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు చేయాలని స్పష్టంచేశారు. 25 రీచ్‌లలో సిబ్బంది నియామకం చేపట్టాలన్నారు. అన్ని జిల్లాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే అన్ని మార్గాల్లో నిఘా పెంచాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక రీచ్‌లను తనిఖీలు చేయాలని కలెక్టర్లు, ఎస్పీలను సీఎం మరోసారి ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యత జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలకు హైదరాబాద్ పరిసరాల్లో హైడ్రాకు అప్పగించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోందన్న ప్రచారంతో తాజాగా ముఖ్యమంత్రి ఇవాళ మరోసారి ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

ఉమ్మడి జిల్లాలో ముమ్మర తనిఖీలు

ఇసుక అక్రమ రవాణాపై ఉమ్మడి జిల్లా పోలీసులు ఇటీవల ఉక్కుపాదం మోపుతున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఆరు జిల్లాల పరిధిలోని కలెక్టర్లు, ఎస్పీలు సిబ్బందికి కీలక ఆదేశాలు జారీచేశారు. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిష నర్ అంబర్ కిషోర్ ఝాతోపాటు మానుకోట ఎస్పీ రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాపై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఇటీవల జఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్లు గ్రామ శివారు ఆకేరు వాగును సీపీ పరిశీలించిన సంగతి తెలిసిందే. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను సీపీ అదేశించారు. ఇక మానుకోట జిల్లాలోని నర్సింహులపేట, నెల్లికుదురు, చిన్నగూడూరు మండలాల్లోని ఆకేరు వాగును ఎస్పీ రాంనాథ్ కేకన్ పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా, నిబంధనలు విరుద్దంగా ఇసుకను తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించొద్దని పోలీసులను ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

* సమన్వయంతో పనులు పూర్తి చేయాలి
* హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య
* అధికారులకు దిశానిర్దేశం

మహాశివరాత్రికి ఏర్పాట్లు చేయాలి

అక్షరదర్బార్, హనుమకొండ : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని హనుమకొండ కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈనెల 26వ తేదీన మహా శివరాత్రి ఉత్సవాలపై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ, విద్యుత్, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రేశ్వరస్వామి దేవాలయంతో పాటు మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో మహాశివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. మహాశివరాత్రి నేపథ్యంలో ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. మహిళా భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఎక్కువ గనుక మహిళా పోలీస్ సిబ్బంది ఎక్కువగా ఉండేటట్టు చూసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆలయాల్లో ఆలయాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, 24 గంటల పాటు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల సంబంధించిన పోస్టర్లను కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ..

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచెర్ల గ్రామంలో ఎండీ గౌస్ పాషా ఆనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. అలాగే ఇటీవల మృతి చెందిన బండారి మల్లయ్య, ఇందారపు సమ్మక్క కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అద్యక్షులు జాగరి హరీష్, మాజీ ఎంపిటిసి రావులకల్పన– మొగిలి, వాలా యాదగిరిరావు, గ్రామ శాఖ అద్యక్షులు అన్నమనేని మధుసూదన్ రావు, నాయకులు మల్క రాజేశ్వర్ రావు, నారా మల్ల నవీన్, అర్ని సత్తయ్య, బొబ్బిలి రమేష్, తిక్క వినయ్, శేనం నిఖిల్ పాల్గొన్నారు

భవిష్యత్తులో తెలంగాణకు బీసీ సీఎం

-పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

అక్షర దర్బార్, హైదరాబాద్: భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి తప్పక అవుతారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఐదేళ్లు తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి కొనసాగుతారని చెప్పారు. సోమవారం గాంధీ భవన్ లో మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణలో బీసీలకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంది కనుకనే తెలంగాణలో కుల గణన చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించి, 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ బీసీ నేతను సీఎం చేయగలవా? అని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ చట్టబద్ధత చేస్తామని, చట్టసవరణ చేసి బీజేపీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

సల్లంగా సూడు తల్లి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర,శాయంపేట: అమ్మవార్ల ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కొప్పుల గ్రామంలో మూడు రోజుల నుండి పండుగ వాతావరణంలో శ్రీలక్ష్మీ, భూలక్ష్మీ సమేత సీతలాంబ(బొడ్రాయి), శ్రీ పోచమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలకు సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహఇంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీలక్ష్మీ, భూలక్ష్మీ సమేత సీతలాంబ(బొడ్రాయి) శ్రీ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కొప్పుల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఆమె నియామకం హర్షనీయం

- ఆనందంగా ఉందన్న రవీందర్ నాయక్

అక్షరదర్బార్, మహబూబాబాద్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ నియామకం కావటం ఆనందంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఆదివాసి విభాగం వరంగల్ జిల్లా చైర్మన్ గుగులోతు రవీందర్ నాయక్ పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిగా నియామకమైన విషయం తెలిసిందే. ఆమె నియామకం పట్ల రవీందర్ నాయక్ హర్షం వెలిబుచ్చారు. నాగార్జునసాగర్ లో జరిగిన తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ శిక్షణ తరగతులకు మీనాక్షి నటరాజన్ హాజరయ్యారని, ఏడు రోజులపాటు జరిగిన శిక్షణ తరగతుల్లో పాల్గొన్న వారికి ఆమె క్రమశిక్షణతో పాటు శ్రమదానం, రాజ్యాంగం పట్ల అవగాహన, జై బాపు, జై సంవిధాన్, జై భీమ్ అని నినాదాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ 75 సంవత్సరాలు చేసిన పనులను వివరించినట్లు తెలిపారు. ఏఐసీసీ ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ లో శిక్షణ తరగతులు జరిగినట్లు తెలిపారు. ఆ శిక్షణ తరగతులకు హాజరైన మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిగా నియామ కం కావడం సంతోషంగా ఉందని రవీందర్ నాయక్ తెలిపారు.

కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా కేసీఆర్ బర్త్ డే వేడుకలు

అక్షర దర్బార్ మల్హర్ : మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మల్హర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాడిచర్ల హనుమాన్ సెంటర్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు ,BRS పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, తాడిచర్ల మాజీ ఎంపిటిసి రావుల కల్పన – మొగిలి, తాడిచెర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్ రావు, నాయకులు బూడిద మల్లేష్,దేవర్నేని రాజేశ్వర రావు, మల్క రాజేశ్వర రావు, గుమ్మడి రవి,కామ బాపు,శ్రీరాముల ప్రశాంత్,చల్ల కుమార్, మల్క కిషన్, రాజయ్య, రమేష్, శ్యామ్ పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

అక్షర దర్బార్, దుగ్గొండి: దుగ్గొండి మండల కేంద్రంలో కేసీఆర్ బర్త్ డే వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సుకినే రాజేశ్వర రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీజిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,నియోజకవర్గయూత్ కన్వీనర్ శాన బోయిన రాజ కుమార్. ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య.మండల ఉపాధ్యక్షుడు కామిశెట్టి ప్రశాంత్, పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు రాంబాబు మాజీ వైస్ ఎంపీపీ పల్నాటి జయపాల్ రెడ్డి సొసైటీ చైర్మన్ ఉరటి మహిపాల్ రెడ్డి. కార్యదర్శి గుండెకారి రవీందర్ రేవూరి సురేందర్ రెడ్డిగ్రామాల ఇన్చార్జులు గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు యూత్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

దుగ్గొండిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సోమవారం
17.02.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ఆదాయంలో నంబర్ వన్ బీజేపీ..

- 2023-24లో రూ.4,340.47 కోట్లు
- కాంగ్రెస్ ఆదాయం రూ.1,225.12 కోట్లు
- జాతీయ పార్టీలు పొందిన విరాళాలపై ఏడీఆర్ నివేదిక



అక్షరదర్బార్, న్యూఢిల్లీ: భారత్లో అత్యధిక ఆదాయాన్ని ఆర్జించిన జాతీయ పార్టీగా బీజేపీ నిలిచింది. దేశంలోని జాతీయ పార్టీలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన ఆదాయాల వివరాలతో 'అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్- ADR' ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం 2023-24లో బీజేపీకి ఏకంగా రూ.4,340.47 కోట్ల ఆదాయం వచ్చింది. భారత్లోని ఆరు జాతీయ పార్టీల మొత్తం ఆదాయంలో 74.57 శాతానికి సమానమైన ఆదాయాన్ని ఒక్క బీజేపీయే సంపాదించింది. కమలదళం తమ ఆదాయంలో కేవలం 50.96 శాతం (రూ.2,211.69 కోట్లు) నిధులనే ఖర్చు చేసింది. కాంగ్రెస్ పార్టీకి రూ.1,225.12 కోట్ల ఆదాయం రాగా, 83.69 శాతం (రూ.1,025.25 కోట్లు) నిధులను ఖర్చు చేసింది. ఎన్నికల బాండ్ల విరాళాల వివరాలను కోరుతూ ఏడీఆర్ సంస్థ దాఖలు చేసిన సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) దరఖాస్తుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమాధానమిచ్చింది.

ఎన్నికల బాండ్ల రూపంలో..

2023-24లో జాతీయ పార్టీలకు వచ్చిన విరాళాల ఆదాయంలో సింహభాగం ఎన్నికల బాండ్ల రూపంలోనే వచ్చింది. ఎన్నికల బాండ్ల ద్వారా బీజేపీకి అత్యధికంగా రూ.1,685.63 కోట్లు, కాంగ్రెస్కు రూ.828.36 కోట్లు, ఆమ్ ఆద్మీ పార్టీకి రూ.10.15 కోట్ల విరాళాలు అందాయి. ఈ మూడు జాతీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల ద్వారా రూ.2,524.13 కోట్ల డొనేషన్లు వచ్చాయి. బీజేపీ, కాంగ్రెస్, ఆప్ల మొత్తం ఆదాయంలో 43.36 శాతం ఎన్నికల బాండ్ల రూపంలోనే సమకూరింది. అయితే ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు విరాళాలను సేకరించే పద్ధతి అమలును నిలుపుదల చేస్తూ 2024 సంవత్సరం మే నెలలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చిన రూ.4,507.56 కోట్ల విరాళాలను నగదుగా మార్చుకున్నాయి. ఇందులో అత్యధికంగా రూ.2,524.13 కోట్లను (55.99 శాతం) జాతీయ పార్టీలే విత్డ్రా చేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా రూ.619.67 కోట్లను పాలనా వ్యవహారాలు, సాధారణ ఖర్చుల కోసం రూ.340.70 కోట్లను వెచ్చించింది. సీపీఎం తమ పార్టీపరమైన పాలనా వ్యవహారాలు, సాధారణ ఖర్చుల కోసం రూ.56.29 కోట్లను వెచ్చించింది. ఉద్యోగుల కోసం రూ.47.57 కోట్లను ఖర్చు చేసింది.

ఆరోపణలు అవాస్తవం

- భూ వివాదానికి తనకు ఎలాంటి సంబంధం లేదు
- నిజాలు నిర్ధారణ చేసుకున్నాకే పత్రికలు కథనాలు రాయాలి
- వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్

అక్షరదర్బార్, వరంగల్: ఇటీవల తనపై వచ్చిన ఆరోపణలను వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ తీవ్రంగా ఖండించారు. నిజానిజాలు నిర్ధారణ చేసుకున్నాకే పత్రికల్లో కథనాలు రాయాలని ఆయన హితవు పలికారు. వరంగల్ మండలం కొత్తపేటలోని ఓ సర్వే నంబర్ భూమి రిజిస్ట్రేషన్ అంశం వివాదాస్పదంగా మారింది. ఈ వివాదానికి వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ కారణమని ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఎకరం ఒక గుంట భూమిపై కోర్టు కేసు ఉండటంతో తదుపరి క్రయవిక్రయాలు ఉండవని ధరణిలో తహసీల్దార్ ఇక్బాల్ అప్డేట్ చేయడం వివాదానికి కారణమైంది. ఈనేపథ్యంలో తనపై వచ్చిన ఆరోపణలపై ఇక్బాల్ సీరియస్గా స్పందించారు. అసలు భూవివాదానికి తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అర్జీదారు ఏదైతే ఆన్లైన్లో నమోదు చేస్తారో వాటి ఆధారంగానే ధరణిలో మార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉంటుందని, అలా కాకుంటే తిరస్కరిస్తారన్నారు. పీపీబీ సవరణ జిల్లా కలెక్టర్ లేదా డిప్యూటీ కలెక్టర్ పరిధిలో ఉంటుందని, తన అధీనంలో ఉండదని స్పష్టం చేశారు. తన ప్రమేయం లేకపోయినప్పటికీ అనవసరంగా వివాదంలో లాగడంపై ఇక్బాల్ ఆవేదన వ్యక్తం చేశారు. మరో మారు ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తే లీగల్గా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

కారడవిలో కలెక్టర్..

- పలిమల మండలంలో రాహుల్ శర్మ పర్యటన
- పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల పరిశీలన
- మధ్యాహ్న భోజనం తీరుపై ఆరా..
- నాణ్యమైన విద్య, మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశం
- విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

అక్షరదర్బార్, కాటారం: భూపాలపల్లి జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతమైన పలిమెల మండలం ముకునూరు శివారు గ్రామమైన తిమ్మేటిగూడెంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు. ఆశ్రమ పాఠశాల, ఎంపీపీఎస్, అంగన్ వాడీ కేంద్రం, గ్రంథాలయాన్ని పరిశీలించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల విధులు, మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్య అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అంతకు ముందు నీలంపల్లి ఇచ్చంపల్లి ప్రాజెక్టును పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో ప్రకాష్ రెడ్డి, సీడీపీవో రాధిక, ఏపీఎం సునీత, పంచాయతీ కార్యదర్శి వినయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీపీ నిధులు దుర్వినియోగం

ఇద్దరిపై కేసు నమోదు, రిమాండ్

అక్షరదర్బార్, కాటారం: గ్రామ పంచాయితీ నిధులను దుర్వినియోగం చేసిన ఆరోపణలపై కాళేశ్వరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత భర్త వెన్నపురెడ్డి మోహన్ రెడ్డితో పాటు ఆరుట్ల పవన్ కుమార్పై కేసు నమోదైంది. ఈ ఇద్దరూ కలిసి పుస్కుపల్లి గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సిన నిధులను స్వంత అవసరాల కోసం వాడుకున్నట్లు గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు సోమవారం ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపినట్లు కాళేశ్వరం ఎస్సై తమాషారెడ్డి తెలిపారు.

ఆత్మహత్య చేసుకోవడానికి అనుమతి ఇవ్వండి

కలెక్టరేట్ ముందు ఫ్లెక్సీతో దంపతుల నిరసన

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తన వ్యవసాయ భూమిలోకి దారి ఇవ్వడం లేదని ఆరోపిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం వేములపల్లికి చెందిన వృద్ధ దంపతులు జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన తెలిపిన సంఘటన సోమవారం సాయంత్రము చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మొగుళ్ళపల్లి మండలం వేములపల్లి గ్రామానికి చెందిన సులోచన ప్రతాపరెడ్డి అనే వృద్ధ దంపతులు తమ వ్యవసాయ భూమిలోకి ఓ పోలీస్ అధికారి దారి లేదని ఆరోపిస్తూ తాము ఆత్మహత్య చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఫ్లెక్సీ పట్టుకొని వృద్ధ దంపతులు నిరసన తెలిపారు సమాచారం తెలుసుకున్న భూపాలపల్లి ఆర్డీవో రవి ఆ దంపతులతో ఫోన్లో మాట్లాడి విచారణ జరిపి వాస్తవాల అని తేలితే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు నిరసనను విరమించారు.

108 అంబులెన్స్ మంజూరు

అక్షర దర్బార్,తొర్రూరు : పెద్దవంగర మండల ప్రజలకు 108 నూతన అంబులెన్స్ వాహనాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంజూరు చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ అంబులెన్స్ సౌకర్యం మండలంలో అత్యవసర వైద్య సేవలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

సింగరేణి ఉన్నతికి కృషి చేయాలి

- లక్ష్యాల సాధనలో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి
- సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ

సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ బలరాం

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని.. ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని.. అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు.. ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని.. రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్ల లోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు, అధికారులు రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915